www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
సోమవారం 13 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 226 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

లొట్టపీసు అనేది ఒక పువ్వు.
ఇది కలుపు గడ్డి జాతికి
సంబంధించిన మొక్క.

కుంటలు, నీళ్లు నిలిచే దగ్గర ఈ చెట్లు పెరుగుతాయి.

ఈ పూలు పూజకు ఉపయోగించరు.



2 లో..

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పని చేయాలి

## - సీఎం రేవంత్ రెడ్డి

- మాజీ గవర్నర్ చెనమ్మనేని విద్యా సాగర్ రావు ఆత్మకథ "ఉనిక" పుస్తవిస్కరణ కార్యక్రమంలో సీఎం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:





తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా నడవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికిరావలసిన, కావలసిన నిధులనుతెచ్చుకోవడంలో అందరూ సహకరించాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓకార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు (సాగర్ జీ) ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలంటే మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్ వంటి ప్రాజెక్టులు అవసరమని అన్నారు. హైదరాబాద్ మెట్రో దేశంలోనే రెండో స్థానంలో ఉండగా, గడిచిన పదేళ్లలో ఎలాంటి ప్రగతి లేని కారణంగా 9 వ స్థానానికి పడిపోయిందని, కేంద్ర మంత్రిమండలి రాబోయే సమావేశంలో మెట్రో విస్తరణకు ఆమోదముద్ర పడేలా నాయకులు చొరవ చూపాలని కోరారు.తెలంగాణ అభివృద్ధిని ఇప్పుడు విస్మరిస్తే మరెప్పుడూ ముందుకుపోలేమని అన్నారు. దేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడంలో తెలంగాణ వంతు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రికి చెప్పానని, ఆ సాధన దిశగా తెలంగాణలో అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు.తెలంగాణకు పోర్టు లేని కారణంగా డ్రైపోర్టుకు అనుమతి ఇవ్వాలని, అలాగే సమీపంలోని బందరు రేవుకు కనెక్టివిటీ ఉండాలన్న విషయాన్ని కూడా ప్రధాని దృష్టికి తెచ్చామన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అంశాన్ని కూడా ప్రధాని సహకారం కోరామని,

2 లో..



భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద.

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..



# ప్రతిష్టాత్మకం గా ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల పథకాలు

## - మంత్రి పొన్నం

- హైదరాబాద్ జి హెచ్ ఎం సి కార్యాలయంలో జరిగిన సమావేశం
- సమావేశంలో పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, అధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక,కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ పై ఆదివారం నాడు జీహెచ్ఎంసీ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదారాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ప్రకాశ్ గౌడ్ ,రాజా సింగ్ ,మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, ఎంఐఎం ఎమ్మెల్యేలు మాజిద్ హుస్సేన్ , జఫర్ హుస్సేన్ , జుల్ఫికర్ అలీ, మహమ్మద్ ముజిబ్ ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఎఫెండి, హాసన్ జాఫ్రీ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ,ఇతర అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం నాలుగు పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ కానుక, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల ను జనవరి

2 లో..

## రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు.

సంక్రాంతి పండుగ సందర్బంగా ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలి



తెలుగు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు సంక్రాంతి సంకేతం కావాలి

ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలి

భోగి మంటలు వేసేటప్పుడు, పతంగులు ఎగరేసేటప్పుడు జాగ్రత్త వహించండి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి
బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:



# ప్రపంచంలో జరిగే అతి పెద్ద వేడుక మహా కుంభమేళా

- తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:



ఈనెల 13 జనవరి నుంచి 26 ఫిబ్రవరి వరకు ప్రయాగరాజ్ లో మహాకుంభమేళా జరుగబోతోంది అని బొక్క బాల్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం,యోగి ఆదిత్యనాథ్ గారి ఆధ్వర్యంలో 4500 కోట్ల బడ్జెట్ తో 40 కోట్ల మంది ప్రజలు వస్తారు అనే అంచనాతో ఈ మహాకుంభమేళా అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు అని తెలిపారు. దేశం లోని అన్ని

2 లో..

# పాలమూరు ను సస్యశ్యామలం చేస్తాం

## - ఉప ముఖ్యమంత్రి భట్టి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:



పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని భట్టి

2 లో..

# పండుగపూట కూడా పచ్చి అబద్దాలు చెబుతావా..



- ఏపీ సీఎం చంద్రబాబుపై వైసీపీ ధ్వజం

అమరావతి, వెలుతురు జనవరి 12:

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పండగపూట కూడా పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని వైసీపీ మండిపడింది. విధి నిర్వహణలో భాగంగా చేయాల్సిన అతి సాధారణ విషయాలను కూడా తానేదో గొప్పగా సాధించినట్లుగా ప్రచారం చేసుకుంటున్నాడని విమర్శించింది. ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ హామీలన్నింటిని ఎగ్గొట్టి బకాయిల చెల్లింపులు కూడా -సంక్రాంతి గిఫ్ట్-గా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఉద్యోగులను లంచగొండులుగా చిత్రీకరించిన మీరు, ఉద్యోగుల పట్ల ఏ మాత్రం గౌరవం లేకుండా మాట్లాడే మీరు, ఇప్పుడేదో ఉద్యోగులకు అంతా తానే చేస్తున్నట్లు కపట ప్రేమ

2 లో..

# రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?

## - హరీశ్‌రావు



హైదరాబాద్ వెలుతురు జనవరి 12:

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. వానాకాలం గుండు సున్నా.. యాసంగికి ఎగవేతలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## లొట్టపీసు అనేది ఒక పువ్వు. ఇది కలుపు గడ్డి జాతికి సంబంధించిన మొక్క.

లొట్టపీసు అనేది ఒక పువ్వు. ఇది కలుపు గడ్డి జాతికి సంబంధించిన మొక్క. కుంటలు, నీళ్ళు నిలిచే దగ్గర ఈ చెట్లు పెరుగుతాయి. ఈ పూలు పూజకు ఉపయోగించరు.

లోపల మొత్తం గుల్లగా ఉండి ,కాయ ఉండదు..గింజ ఉండదు...దేనికీ పనికిరాదు.. పైకి మాత్రం అందంగా వెడల్పుగా రేకులు విస్తరించి ఉండటం వలన ఈ పూలకు లొట్టపీసు అని పేరు వచ్చింది. లొట్టపీసు అంటే లోపల ఏమీ లేకపోవడం..

ఉమ్మడి పాలమూరు జిల్లా ఆత్మకూరు వనపర్తి పరిసర ప్రాంతాల్లో ఈ చెట్లను రబ్బరు చెట్లు అని, పూలను రబ్బరు పూలు అని కూడా అంటారు.ఈ చెట్ల కొమ్మలు రబ్బరులా బలంగా ఉంటాయి కాబట్టి రబ్బరు చెట్లు అని పిలుస్తారు. ఈ చెట్టు పాలు కారుస్తుంది కాబట్టి కొన్ని ప్రాంతాల్లో ఈ పూలను పాలసముద్రాలు అని కూడా అంటారు.

ఇంకా...పాలకొడిసె, సిగ్గుమల్లె, బేషరం, బ్యాండు పూలు తూటుపూలు, తూడు పూలు, మెట్ట తామార, కట్లపూలు, సలేంద్ర పూలు, అంటూ వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు చెరువులు,

ముఖ్యంగా... ఒకప్పుడు గ్రామాల్లో ఈ చెట్ల కొమ్మలతో దడి (ప్రహరీ గోడ) నిర్మించుకునేవారు. ఇంటి చుట్టూ మాత్రమే కాకుండా , గొర్రెలు మేకలు, పందులు వంటి పెంపుడు జీవాల కోసం, అడ్డుతెరగా స్నాన సౌకర్యాల కోసం, ఈ దడి నిర్మించుకునే వాళ్ళు.

పిల్లలు ఆడుకోవడానికి కూడా ఈ చెట్లు ఎంతో ఉపయోగపడేవి. మగ పిల్లలు ఈ చెట్ల కొమ్మలను ధనస్సులు చేసుకొని ఆడేవాళ్లు..ఆడపిల్లలు ఈ పువ్వులను తమ చేతి ఐదు వేళ్ళకు తొడిగించుకొని, వేళ్ళు గౌను తొడుక్కునట్టుగా ఆడుకునే వాళ్ళు. ఈ పువ్వుల కాడల్ని తిరగేసి పట్టుకుంటే అచ్చు గౌనులా ఉంటాయి.

అమ్మ చేతిలో,గురువుల చేతిలో, బెత్తంగా కూడా ఈ కొమ్మలు ఉపయోగపడేవి.

ఈ చెట్టు విషపూరితమైనది. ఈ చెట్టు ఉన్నచోట దోమలు రావు. ఈ చెట్లను మేకలు తినవు.. ఆయుర్వేదంలో కూడా ఈ చెట్టుకి మంచి ప్రాముఖ్యత ఉన్నది. తేలుకాటుకు మందుగా ఈ చెట్ల పాలను ఉపయోగిస్తారు.

లొట్టపీసు మాచుపత్రి అనేది సామెత.

మాసిపత్రి లేదా మాసుపత్రి అనేది కూడా ఉపయోగం లేకుండా పెరిగే మొక్క.అందుకే ఈ రెండింటిని 'పనికిమాలినవి' అనే అర్థంలో ఒకచోట వాడుతారు. కానీ ఈ రెండు మొక్కలు కూడా ఆయుర్వేదంలో ఉపయోగపడతాయి కానీ పనికిమాలినవి గాని గుర్తించబడతాయి.

## భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద.

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 12:**
భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానందుని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. వివేకానందుడు యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు.

## పాలమూరు ను సస్యశ్యామలం చేస్తాం





విక్రమార్క తెలిపారు, నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మరియు బిజినేపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ లు ప్రారంభం మరియు శంకుస్థాపనల కార్య క్రమలను ఆయన నిర్వహించారు, ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 7500 ఎకరాలకు సాగు నీరు అందించే మార్కండేయ ఎత్తిపోతల పథకంను ప్రారంభించడం జరిగిందన్నారు, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం ఉందని భట్టి విక్రమార్క తెలిపారు, అలాగే తెలంగాణ రాష్ట్రం లో ఈ నెల 26 నుంచి ప్రజా సంక్షమ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేసిందని అన్నారు,ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు , భట్టి విక్రమార్క సోదరుడు ఎంపీ మల్లు రవి ,ఎంఎల్సీ దామోదర్ మరియు ఎమ్మెల్యేలు కూచుకుళ్ల రాజేష్ , వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో జరిగే అతి పెద్ద వేడుక మహా కుంభమేళా



ప్రధాన నగరాల్లోంచి ప్రయాగరాజ్ చేరుకోవడానికి ప్రత్యేక రైళ్లు,విమానాలు సిద్ధంగా ఉన్నాయి అని చెప్పారు. 2017 లో యోగి ఆదిత్యనాథ్ గారి ఆధ్వర్యంలో జరిగిన అర్ధ కుంభమేళా లో ఒక్క మౌని అమావాస్య రోజున 40 లక్షల మంది గంగా స్నానం చేసి ఎటువంటి తొక్కిసలాట లేకుండా ఇళ్లకు చేరుకున్న విషయాన్ని అంతర్జాతీయ మీడియా,ప్రముఖంగా UNESCO వారు కొనియాడారు అని తెలిపారు. 2025 లో ఇంతకు 3 రెట్లు ఎక్కువ ప్రజలు వస్తారు అనే ఉద్దేశంతో త్రివేణి సంగమం ఉన్న 5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ఒక జిల్లా గా ప్రకటించి, దానికి కుంభ్ జిల్లా గా పేరు పెట్టి,ఆ ప్రాంతాన్ని మరలా 25 సెక్టార్లు గా విభజించి,ఒక్కో సెక్టార్ లో 3 పోలీస్,3 రెవిన్యూ,3 మెడికల్,20 వెహికల్ టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎంతో భక్తి తో వెళ్లే యాత్రికులకి ఎటువంటి అసౌకర్యం ఏర్పడకుండా వసతి భోజనం కూడా ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ నుంచి వెళ్లే భక్తులు అందరూ జాగ్రత్తగా వెళ్లి,పవిత్ర స్నానం ఆచరించి,క్షేమంగా తిరిగి రావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని బాల్ రెడ్డి కోరారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)
ఇలాంటి విషయాల్లో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సహకరించాలని కోరారు. తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని, హైదరాబాద్ దేశంలోని ఏ ఇతర నగరాలతో కాకుండా న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడుదామని చెప్పారు. తమిళనాడులో రాజకీయంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన అంశాల్లో సమిష్టిగా పనిచేస్తారని ఉదహరిస్తూ తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారని గుర్తుచేస్తూ ప్రత్యేక రాష్ట్రంలో ఉన్నామంటే విద్యార్థులు రాజకీయాల్లో అత్యంతక్రియాశీలకంగా వ్యవహరించడమేనని అన్నారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీకి కట్టుబడి ఉంటారని, అలాంటి రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో రాణించాలని భావించే వారు ఉనిక పుస్తకాన్ని చదవాలని సీఎం అన్నారు.చట్టసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షం ఎత్తి చూపించాలని, కాలక్రమేణా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించాలన్న ఉద్దేశంతోనే గత 13 నెలల్లో జరిగిన అసెంబ్లీ తీరుతెన్నులే ఉదహారణగా చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలు తీసుకురావాలని సాగర్ జీ పాదయాత్ర చేశారని, అలాగే గోదావరి జలాల వినియోగం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకొచ్చారని అన్నారు.గోదావరి జలాల వినియోగంపై సాగర్ జీ సలహాలు, సూచనలు ఎంతో అవసరమని, మహారాష్ట్రలో మునుగుతున్న భూములకు సంబంధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని గతంలో నేను సాగర్ జీని కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. తనకు భేషజాలు లేవని, తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా, అందరి సహకారం తీసుకుంటానని అన్నారు. సాగర్ జీ గవర్నర్‌గా మహారాష్ట్ర, తమిళనాడు రెండు రాష్ట్రాల్లో సమర్థవంతంగా పనిచేసి తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారు.విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం రాష్ట్రంలో 75 ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు, దాని ఆవశ్యకత, క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ వంటి పలు కీలక అంశాలను వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిసా గవర్నర్ కే. హరిబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ కే. లక్ష్మణ్, మాజీ ఎంపీలు టీ. సుబ్బిరామిరెడ్డి, బి.వినోద్ కుమార్ ఇతర సీనియర్ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకం గా ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల పథకాలు



(మొదటి పేజీ తరువాయి..)
ఇలాంటి విషయాల్లో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సహకరించాలని కోరారు. తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని, హైదరాబాద్ దేశంలోని ఏ ఇతర నగరాలతో కాకుండా న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడుదామని చెప్పారు. తమిళనాడులో రాజకీయంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన అంశాల్లో సమిష్టిగా పనిచేస్తారని ఉదహరిస్తూ తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారని గుర్తుచేస్తూ ప్రత్యేక రాష్ట్రంలో ఉన్నామంటే విద్యార్థులు రాజకీయాల్లో అత్యంతక్రియాశీలకంగా వ్యవహరించడమేనని అన్నారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీకి కట్టుబడి ఉంటారని, అలాంటి రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో రాణించాలని భావించే వారు ఉనిక పుస్తకాన్ని చదవాలని సీఎం అన్నారు.చట్టసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షం ఎత్తి చూపించాలని, కాలక్రమేణా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించాలన్న ఉద్దేశంతోనే గత 13 నెలల్లో జరిగిన అసెంబ్లీ తీరుతెన్నులే ఉదహారణగా చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలు తీసుకురావాలని సాగర్ జీ పాదయాత్ర చేశారని, అలాగే గోదావరి జలాల వినియోగం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకొచ్చారని అన్నారు.గోదావరి జలాల వినియోగంపై సాగర్ జీ సలహాలు, సూచనలు ఎంతో అవసరమని, మహారాష్ట్రలో మునుగుతున్న భూములకు సంబంధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని గతంలో నేను సాగర్ జీని కోరిన విషయాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. తనకు భేషజాలు లేవని, తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా, అందరి సహకారం తీసుకుంటానని అన్నారు. సాగర్ జీ గవర్నర్‌గా మహారాష్ట్ర, తమిళనాడు రెండు రాష్ట్రాల్లో సమర్థవంతంగా పనిచేసి తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారు.విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం రాష్ట్రంలో 75 ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు, దాని ఆవశ్యకత, క్రీడల



అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ వంటి పలు కీలక అంశాలను వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిసా గవర్నర్ కే. హరిబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ కే. లక్ష్మణ్, మాజీ ఎంపీలు టీ. సుబ్బిరామిరెడ్డి, బి.వినోద్ కుమార్ ఇతర సీనియర్ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?

(మొదటి పేజీ తరువాయి..)
ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడం లేదని.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నోరు పెంచి అరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తానని చెప్పి 9 వేలు ఎగ్గొట్టి ఆరు వేలు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే రైతు భరోసా అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్లకు లాభం కలిగించేలా సర్కారు చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీలో మట్టిపనికి పోయేటోల్లకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి లేకుండా పోయిందని.. మెడమీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా అని అన్నారు. మట్టిపనికి పొయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.
కనపడ్డ దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ అన్నాడని.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గుండాలతో కొట్టించుడు, చిల్లరగాల్లతో తిట్టించుడు మానుకోవాలని హితవు పలికారు. అడుగడుగునా దగాతో రైతుల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని అన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్లు గల్లల వేసుకోవడానికి ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పండుగపూట కూడా పచ్చి అబద్ధాలు చెబుతావా..

(మొదటి పేజీ తరువాయి..)
ప్రదర్శించడం మీకే చెల్లింది చంద్రబాబు అని వైసీపీ విమర్శించింది. విద్యుత్ సంస్థ ఉద్యోగుల్లో 66 శాతం, పౌర సరఫరాల సంస్థలో 65 శాతం, రెవెన్యూలో 64 శాతం, పోలీస్ శాఖలో 62 శాతం, స్థానిక సంస్థల్లో 52 శాతం అవినీతి పరులే ఉన్నారని మీ -మనసులో మాట- పుస్తకంలో రాసుకోలేదా అని ప్రశ్నించింది. ఉమ్మడి ఏపీలో పెన్షనర్లకు డీఏని రద్దు చేసిన చరిత్ర మీది కాదా చంద్రబాబు అని వైసీపీ నిలదీసింది. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తేవాలని ఉద్యోగులు అడిగితే మీరు ససేమిరా అనలేదా? ప్రభుత్వ రంగాన్ని మూసి వేయడం, వీఆర్ఎస్ కూడా ఇవ్వకుండా గోల్డెన్ హ్యాండ్ షేక్ అంటూ ఉద్యోగులను ఇంటికి పంపేయడంలో మీకు ఘనమైన చరిత్ర లేదా? ఉద్దేశపూర్వంగా ఉద్యోగులను తగ్గించిన చరిత్ర మీది కాదా?1999 నుంచి 2004 మధ్య ఆల్విన్, నిజాం షుగర్స్, రిపబ్లిక్ ఫోర్జ్, చిత్తూరు డెయిరీ, ప్రకాశం డెయిరీ వంటి 54 ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి, అతి తక్కువ ధరకు మీ మనుషులకు కట్టబెట్టింది వాస్తవం కాదా? రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కింది మీరు కాదా? ఆరోగ్యశ్రీకి మీరు మంగళం పాడింది వాస్తవం కాదా? వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించింది. ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే ఫీజులు చెల్లించే పరిస్థితులు నాడు ఉంటే.. ప్రస్తుతం రూ.2,800 కోట్ల విద్యా దీవెన బకాయిలు ఉన్నాయని వైసీపీ తెలిపింది. రూ.1100 కోట్లు వసతి దీవెన బకాయిలు ఉన్నాయని పేర్కొంది. ఇలా ఉంటే విద్యార్థులకు -ఆనంద సంక్రాంతి- అంటూ కేవలం రూ.788 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థులకు న్యాయం చేయడమా? అని పేర్కొంది. చంద్రబాబూ.. ప్రతి రైతు కూడా ఎమ్మెస్పీ ప్రకారం రావాల్సిన రేటు బస్తాకు రూ.1720 అయితే, రూ.300 నుంచి రూ.400 వరకు తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రావడానికి కారణం మీరు కాదా? దళారులే ధాన్యం కొంటున్నారంటే అందుకు మీరు కారణం కాదా? మీ పాలనలో విద్యుత్ రంగం కుదేలైందన్న మాట వాస్తవం కాదా? మీరు అధికారంలోకి రాకముందు డిస్కంలకు రూ.29 వేల కోట్ల అప్పులు, బకాయిలు ఉంటే, మీరు దిగిపోయే నాటికి అవి ఏకంగా రూ.86 వేల కోట్లకు ఎగబాకింది వాస్తవం కాదా? దాదాపుగా 23.88 శాతం సీఏజీఆర్‌తో మీ హయాంలో డిస్కంల పరిస్థితి దయనీయంగా మారింది నిజం కాదా? ఇలా మీ పాలన అంతా తిరోగమనంలో సాగుతుంటే ఏదో ఘనకార్యం చేసినట్లు గొప్పలు చెప్పుకోవడానికి మీకు సిగ్గుగా లేదా చంద్రబాబు అని మండిపింది.

## అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్‌లో ఎందుకు చేరారు.. పోచారంను నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బాన్సువాడలో పర్యటించిన కవిత మీడియాతో మాట్లాడుతూ కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని ఆరోపించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున అప్పటి సీఎం కేసీఆర్ రూ.10,000 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడకు ఏడాదికి రూ.1000 కోట్లు తీసుకురాగలుగుతారా ? అని ప్రశ్నించారు.

రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు ? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ప్రజలకు పనికిరాని పార్టీలోకి మారుడు ఎందుకు ? అని నిలదీశారు. కొంతమంది నాయకులు పార్టీ మారినా బీఆర్ఎస్‌తోనే ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బాన్సువాడతోపాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేద్దాం అని ఆమె పిలుపునిచ్చారు.

రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలు ఇస్తున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. రైతుల కోసం కేసీఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని చెప్పారు.

ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఇస్తామన్న రూ.12 వేలను వెంటనే చెల్లించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నదని అన్నారు. గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. గురు కులాల్లో తిండి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

మాజీ ఎంపీ మందా మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం
నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి నాలుగు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. జగన్నాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు



**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:**
తెలుగింటి పండుగ "సంక్రాంతి"ని పురస్కరించుకుని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నిర్వహించిన "సంక్రాంతి ఉత్సవాలు" కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు, హైదరాబాద్ లోని ద వెన్యూ ఫంక్షన్ హాల్, అజీజ్ నగర్,అప్ప జంక్షన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు,

## మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేసింది

- మాజీ ఎంపీలు మధు యాష్కీ గౌడ్, కె కె, సిరిసిల్ల రాజయ్య



**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:**
నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేసిందని మాజీ ఎంపీలు మధు యాష్కీ గౌడ్కె కె . సిరిసిల్ల రాజయ్య లు లోక్ సభ లో తనతో పాటు మందా జగన్నాథం పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారని వారు గుర్తు చేసుకున్నారు,ఉద్యమ సమయంలో కూడా తమతో కలిసి పని చేశారని గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రణబ్ ముఖర్జీ ఆగ్రహానికి గురై గుండెపోటు కి గురైన మందా జగన్నాథం ఉద్యమాన్ని ఆపలేదన్నారు, మందా జగన్నాథం మృతి పట్ల వారు సంతాపాన్ని వ్యక్తం చేశారు,వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన ఉత్తర ప్రదేశ్ మంత్రి అనిల్ రాజ్ భార్

ప్రయాగ్ రాజ్ లో నేటి నుండి ప్రారంభం కానున్న 'మహా కుంభమేళ' కు రావాలని ఆహ్వానించిన యూపీ మంత్రి

యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశం మేరకు హైదరాబాద్ విచ్చేసిన యూపీ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి అనిల్ రాజ్ భార్

గంగా జలంతోపాటు ఆహ్వాన పత్రికను బండి సంజయ్ కు అందజేసిన యూపీ మంత్రి

కుటుంబ సమేతంగా కుంభమేళాకు రావాలని కోరిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం

తప్పకుండా కుంభమేళాకు హాజరవుతానని చెప్పిన బండి సంజయ్

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:

## దివంగత నేత పిజెఆర్ సేవలు చిరస్మరణీయం... జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ దివంగత సీనియర్ నేత పి. జనార్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం పిజెర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ ఆస్ బెస్ట్ కాలనీ అనుసంధానంలో ఉన్న పార్కులో పిజిఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పిజెఆర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పిజెఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేయడంతో పాటుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీజేఆర్ చేసిన సేవలను కొనియాడుతూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్, హనుమాన్ నగర్ ప్రెసెంట్ ఏం విట్టల్, శివ, ఆర్ భగవంతు రెడ్డి, గుజ్జల. శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ పటేల్, మారెళ్ళ శ్రీనివాస్, ఆడెపు ప్రభాకర్, పేర్ని ధర్మారావు, కేవీ రాజు, వనం ఆంజనేయులు, ముత్యం వెంకటరెడ్డి, వి యాదవ రెడ్డి, యాదగిరి, పండు గౌడ్, కిరణ్, లక్ష్మక్క, సులోచన, మనమ్మ, లావణ్య వెంకటలక్ష్మి, సంధ్యారాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశంలోని పొడవైన జాతీయ రహదారులలో 44 (NH 44) ఒకటి.

జాతీయ రహదారి 44 (NH 44) భారతదేశంలోని ప్రధాన రహదారి, ఇది జమ్మూ మరియు కాశ్మీర్‌లోని శ్రీనగర్ నుండి తమిళనాడులోని కన్యాకుమారి వరకు 4,112 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉంది. ఇది భారతదేశంలోని పొడవైన జాతీయ రహదారులలో ఒకటి.



NH 44 అనేక రాష్ట్రాల గుండా వెళుతుంది,

1. జమ్మూ కాశ్మీర్
2. పంజాబ్
3. హర్యానా
4. ఢిల్లీ
5. ఉత్తర ప్రదేశ్
6. మధ్యప్రదేశ్
7. మహారాష్ట్ర
8. తెలంగాణ
9. ఆంధ్రప్రదేశ్
10. కర్ణాటక
11. తమిళనాడు

జమ్మూ మరియు కాశ్మీర్‌లోని రాంబన్ గుండా వెళ్లే NH 44 సెక్షన్ హిమాలయాల అద్భుతమైన వీక్షణలతో ప్రత్యేకంగా సుందరంగా ఉంటుంది.

## మంత్రి శ్రీనివాసరెడ్డి త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

- కారు టైర్లు పేలడంతో ప్రమాదం
- డ్రైవర్ చాకచక్యంగా వ్యవరించడం తో తప్పిన ప్రమాదం

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:**
రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణిస్తున్న కారు టైరు పేలడంతో ప్రమాదం జరిగిందని అయితే ఆ ప్రమాదం నుంచి మంత్రి తో పాటుగా సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని తెలియవచ్చింది, కాగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లా కు ప్రయాణిస్తున్న సమయంలో కారు తిరుమలయ పాలెం వద్ద టైర్లు పేలడంతో కారు అదుపుతప్పిన ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పై గా డ్రైవర్ చాకచక్యంగా కారు ను అదుపు చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు, కాగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని వెంటనే మరో వాహనంలో ఖమ్మం క్యాంపు కార్యాలయానికి తరలించారు, మంత్రి వెంట ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు తదితరులు ఉన్నారు,








# సంపాదకీయం..

## భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా ఎంపిక జరగాలి

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సితక్క లతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై కలెక్టర్ల కార్యాచరణ, సమన్వయ సమావేశంను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,




మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంను రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు , కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రిజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదోడి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను ఇచ్చిందని, నియమ నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీఉంటుందన్నారు. కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వమే అర్హులకు కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. గ్రామ వార్డు సభల నిర్వహణ చేసేటపుడు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, తదితర అంశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి ప్రభుత్వం నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు , ఇందిరమ్మా కమిటీల సమన్వయంతో అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు అవసరమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పెద్ద ఎత్తున తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టర్లకు మార్గం నిర్దేశం చేశారన్నారు. అత్యంత జాగ్రత్తగా లబ్ధిదారుల ఎంపిక చేసి అత్యంత నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గ్రామ సభల వివరాలు మందస్తుగానే గ్రామాల్లో ప్రదర్శించాలని అన్నారు. గ్రామసభలను గురించి ఆయా గ్రామాల ప్రజలకు తెలిసే విధంగా అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వారథులు అధికారులేనని అన్నారు. అర్హులకు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. దేశంలో రాజ్యాంగంలోకి వచ్చిన జనవరి 26న పేదోళ్ల అసలైన పండుగ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకెళ్లాలన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై హనుమకొండ జిల్లాకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కి సంబంధించి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామ, వార్డు సభలలో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. జిల్లా అధికారులను మండల స్థాయి ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి గ్రామ, వార్డు సభలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గ్రామ వార్డు సభలను ప్రకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లోని 186 రెవిన్యూ గ్రామాలకు 158 బృందాలను నియమిస్తూ నాలుగు పథకాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, 16 నుంచి 20 వరకు ఆయా శాఖల బృందాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుంచి 24 వరకు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం భూములను గుర్తించడం, కొత్త రేషన్ కార్డులు ఎంపికలు బృందాలుగా వెళ్లి నిజమైన అర్హులను ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిలో జాబ్ కార్డులు కలిగిన వారిని పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ నాలుగో ప్రభుత్వ పథకాలను సంక్రాంతి కానుకగా రాష్ట్రప్రజలకుఅందించబోతున్నామని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను కలెక్టర్లు,అధికారులు లబ్ధిదారులకు అదే విధంగా కృషి చేయాలన్నారు.

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సుమారు 3 వేల మంది వివరాలు మిస్సయినాయని ఆయా వివరాలు నమోదు చేయుటకు గాను ఎడిట్ ఆప్షన్ కేటాయించాలని కోరగా ఇంచార్జ్ మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల నిర్వహించేటప్పుడు ఒక రోజంతా అదే గ్రామ సభలో పాల్గొనాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా గ్రామసభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అమల్లోకి తీసుకొస్తున్న నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడారు.సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకులు వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు అభివృద్ధిని సంక్షేమాన్ని సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదోడి కలను నెరవేర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పటై రెండో సంవత్సరంలో అడుగు పెటట్టామని ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. జనవరి 26వ తేదీ నాడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదవాడి ప్రతి ఇంటికి ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. అదేవిధంగా రైతు భరోసా.. రైతన్నను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో 12 వేల రూపాయలను రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం అందించనుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసాను అందిస్తామన్నారు. అర్హులైన, వ్యవసాయోగమైన ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు విడతలుగా రెండు పంటలకు రైతుభరోసాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నాలుగు స్కీములే కాకుండా, ప్రతి కార్యక్రమాన్ని, చట్టాన్ని ప్రజల ముందు పెడుతుందన్నారు. ప్రతి గ్రామంలో అధికారులు గ్రామ సభ పెట్టి నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. జనవరి 26 నుంచి నాలుగు ప్రభుత్వ పథకాలు పంపిణీ కాబోతున్నాయని అన్నారు. రైతు భరోసా ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేదన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల విషయాన్ని ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం ఒకటి రెండు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు ఎలాంటి రికమండేషన్ లు ఉండవన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అదేవిధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రెండు విడతలుగా 12 వేల రూపాయలను వ్యవసాయ రైతు కూలీలకు అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం అనేది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. వీటి విషయంలో ఎలాంటి అపోహాలు అవసరం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో గ్రామసభను ఒకరోజు పాటు నిర్వహించాలన్నారు. గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నారు. ప్రభుత్వానికి అధికారులకు మంచి పేరు వచ్చే విధంగా నిస్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా నాలుగు ప్రభుత్వ పథకాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వెనకడుగు వేయదన్నారు. ఎక్కడ చిన్న తప్పిదం జరగకుండా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి లబ్ధిదారున్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం జరుగుతుందో కలెక్టర్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు,

# బీసీ బిడ్డ ఎంఎల్ఏ అయితే ఓర్వలేక పోతున్న భార్యభర్తలు

- ఆలేరు ఏంఎల్ఏ బీర్ల ఐలయ్య పై లేని పోనీ అరోపణలు చేస్తున్న గొంగడి సునీతా మహేందర్ రెడ్డిలకు తగిన గుణపాఠంచెపుతాం.
- జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:



ఒక బలహీన వర్గాలకు చెందిన బిడ్డ ఏంఎల్ఏ అయితే ఓర్వలేక భార్య భర్తలు విశం చిమ్ముతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గొంగడి సునీత మహేందర్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లాలని చూస్తున్నారన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైనా బీర్ల అయిలయ్యపై భూ దందాలు అని లేని పోనీ అరోపణలు చేస్తున్నారు ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరిస్తున్నా. బడుగు బలహీనవర్గాల నాయకుడైన మా ఎమ్మెల్యేని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు.




రాజేంద్రనగర్ వెలుతురు జనవరి 12:
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(RSS)సంక్రాత్రి ఉత్సవ్ పాల్గొన్న బొక్క బాల్ రెడ్డి అనంతగిరి శివాలయం అత్తాపూర్

# భారతీయ సాంప్రదాయానికి . "రంగవల్లుల" ప్రతీక

## - బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్


- బోడుప్పల్ దేవేందర్ నగర్ లో రాజన్న యువ సేన అధ్వర్యంలో ఘనంగా రంగవల్లుల పోటీలు
- భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు, కాలనీ వాసులు

వెలుతురు బోడుప్పల్ జనవరి 12:



భారతీయ సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం "రంగవల్లుల" పోటీలు అని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 13 వ డివిజన్ దేవేందర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం అనేది అతివలకు అనాదిగా వస్తున్న సంప్రదాయం ఇంటి లోపల అందాన్ని పెంచేందుకు గాను ఇంటి ముందు గుమ్మం వద్ద రంగు రంగుల ముగ్గులు వేస్తే ఇంటి అందం ఇంకా రెట్టింపు అవుతుంది అందుకే ముగ్గులు మహిళలకు ప్రత్యేకమైనవి అన్నారు అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు మాత్రమే ప్రత్యేకమైన ముగ్గుల పోటీలు ఇంతా అట్టహాసంగా నిర్వహించిన నిర్వహకులు జెన్న రాజు కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజ కవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దానగళ్ల యాదగిరి,జోగు సుధా కర్, సానిక శశి,గోపు రాములు, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# తన బోధనలతో జాతిని జాగృతం చేసిన గొప్ప తత్వవేత్త స్వామి వివేకానంద.



## జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:
స్వామి వివేకానంద ఉపన్యాసాలు బోధనలతో జాతిని జాగ్రతం చేసిన గొప్ప తత్వవేత్త అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు యువత మేలుకో ఉన్నత లక్ష్యాలని చేరుకో అనే నినాదంతో యువతలో ఉత్సాహాన్ని నింపారని అన్నారు. అతను ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువని భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పిన సిసలైన దేశ భక్తుడు అని, బ్రతికినంత కాలం ఎంతో ప్రగతిశీల జీవితాన్ని గడిపిన వివేకానంద, దేశంలోని ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని, స్వామి వివేకానంద ఇచ్చిన ప్రేరణ ఒక్క భారతదేశానికే కాకుండా పాశ్చాత్య దేశాలూ సైతం పాకింది అని వివరించారు. నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుందని అలాగే నిరంతరం శ్రమించేవాణ్ణి చూసి ఓటమి భయపడుతుంది అందుకే చేసే ప్రతి పనిని పట్టుదలతో ప్రయత్నం చేసి విజయాన్ని సాధించాలని స్వామి వివేకానంద ఇచ్చిన ప్రేరణతో యువత ముందుకు సాగాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించిన బొక్క బాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు



రాజేందర్ నగర్ వెలుతురు జనవరి 12:
స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా బిజెపి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది రాజేందర్ నగర్ డివిజన్ విజేతలకు బహుమతులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అమరేందర్ వై శ్రీధర్ బొక్క బాల్ రెడ్డి బాబురావు వేణు మల్లేష్ మరియు అనేకమంది బిజెపి నాయకులు పాల్గొన్నారు



# భరత్ నగర్ ఎస్పీనగర్ కాలనీ వాసులకు వినమ్ర విజ్ఞప్తి.!!

హైదరాబాద్ వెలుతురు జనవరి 12:
"నాకు అధికారం కోసం అధికారంపై ఆసక్తి లేదు, కానీ నాకు నైతికమైన, మరియు మంచి అధికారంపై ఆసక్తి ఉంది." మార్టిన్ లూథర్ కింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రపంచ గతిని మార్చాయి. "నిజమైన నాయకుడు ఏకాభిప్రాయం కోసం శోధించేవాడు కాదు, ఏకాభిప్రాయం యొక్క రూపకర్త." అనే వ్యాఖ్యలు కూడా నిరక్షరాస్యుల్లో నూతన ఉత్తేజాన్ని, సరికొత్త చైతన్యాన్ని తీసుకొచ్చాయి. దేశం అభివృద్ధి చెందడమంటే, అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు..పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన ఈ వ్యాఖ్యలే సమసమాజం కోసం పాటు పడే నాయకులను తయారు చేసి ఆదర్శవంతులుగా మార్చాయి. సమాజంలో మార్పు అనేది చిన్న తలంపుతో మొదలై ఊహించని ఉప్పెనగా ముగుస్తుంది. అలాగే కాలనీ సంక్షేమంకోసం, కాలనీ ప్రజల భద్రతతో కూడిన స్వేచ్ఛాయుత జీవనం కోసం తన వంతు కృషి చేస్తానని మృధు స్వభావి, అజాత శత్రువు, అందరివాడు సీహెచ్ హరినాథ్ బాబ్జీ గారు ముందుకొస్తున్నారు. భరత్ నగర్ లోని ఎస్పీనగర్ కాలనీ వెల్ ఫేర్ అసోసియేషన్ అద్యక్ష పదవికోసం జరుగుతున్న ఎన్నికలలో శ్రీ బాబ్జీ గారి అభ్యర్థిత్వాన్ని బలపరిచి, ఆయనను మంచి మెజారిటీతో గెలిపించగలరని వినమ్ర విజ్ఞప్తి. బ్యాలట్ పేపర్ లో మొదటి వరుసలో మొదటి సంఖ్యలో ఉండే బాబ్జీగారి పేరు పక్కన రైట్ టిక్ ద్వారా మీ అమూల్యమైన ఓటు



వేసి బాబ్జీ గారిని గెలిపించగలరని మనవి. ఎలక్షన్ తేదీ. 14-01-2025. పోలింగ్ సమయం. ఉదయం 8నుండి మద్యాహ్నం 2గంటల వరకు.







# వాసవీ శ్రీ నిలయంలో స్వామి వివేకానందుడి జన్మదిన వేడుకలు

- దేశ యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి
- పిలుపునిచ్చిన సీనియర్ సిటిజన్స్

**చింతలకుంట వెలుతురు జనవరి 12:** వాసవీ శ్రీ నిలయం చింతలకుంటలో స్వామి వివేకానందుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాభూమి సభ్యులు ఇంజమూరి రఘునందన్, వనజా సుమన్ ప్రసంగించారు. మన దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న కాలంలోనే 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన అమెరికాలోని చికాగోలో జరిగిన పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్(సర్వ మత మహా సభలు) లో పాల్గొని భారతీయ సంస్కృతి, ఔన్నత్యం గూర్చి ప్రసంగించరనారని తెలిపారు. వారు చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది. దేశ యువత మత్తు పదార్థాలకు లోనుకాకుండా వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి, జాతీయ సమైక్యతకు కృషి చేయాలని అన్నారు. వివేకానందుని వేష దారుడు ఐన ఐదవ తరగతి చదువుచున్న నేరేళ్ల కార్తీక్ అనే విద్యార్థి కూడా స్వామి వివేకానందుడి గురించి మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కే.సత్యభాస్కర్, వెంకట్ రెడ్డి, మంజుల, పావని, రాజేశ్వరి, ఉమాదేవి, రాజేశ్వరి,ప్రకాష్ రావు, పల్లాటి నాగయ్య, శంకర్, జయప్రకాష్, ముస్కు పవన్ రెడ్డి, పద్మలత, వేదగిరి రావు, సురేందర్ రెడ్డి, చౌదరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మంద జగన్నాథం కన్నుమూత

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:** మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు మంద జగన్నాథం కన్నుమూత. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఆయన ఆరోగ్యం విషమంగా మారడంతో వైద్యులు చికిత్స అందించిన్నప్పటికీ ఆరోగ్యం క్షీణించడంతో మంద జగనాథం కన్నుమూశారు, ఆయన నిరాడంబరుడు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం పేరు తెచ్చుకున్నారు,అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో మంద జగనాథం మృతి చెందడం పట్ల వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు రాజకీయ ప్రముఖులు కోరారు,భగవంతుని ప్రార్థిస్తూ అశ్రునయనాలతో నివాళులు అర్పిస్తున్నామన్నారు, అలాగే ఆయన మృతి పట్ల రాష్ట్ర సీఎం . ఉప ముఖ్యమంత్రి ఇతర ముఖ్య మంత్రులు, నాయకులు



సంతాపం తెలిపారు, కాగా మంద జగన్నాథం మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ 19951 మే 22 జిల్లా లో ఉన్న ఇటక్యాల గ్రామంలో మంద జన్మించారు, ఆయన ఎం బి బి ఎస్ చదివి కొంత కాలం డాక్టర్ గా వైద్య సేవలు అందించారు, అనంతరం రాజకీయ రంగప్రవేశం చేశారు, ఆయన టి డి పి party నుంచి 1996,1999,2004 ఎన్నికల్లో గెలిచారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి 2009 లో గెలిచిన తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ ఎస్ పార్టీ లోకి వెళ్లారు, అయితే 2014 ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు, దీంతో ఆయన 2024 లో బీఎస్పీ పార్టీ లో చేరిన తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో రాజకీయంగా చురుకుగా అడుగులు వేయలేక పోయారు, అయితే మంద ఒకప్పుడు రాజకీయ చక్రం తిప్పిన తరువాత కాలంలో ఆయన రాజకీయ జీవితం చకిలపడింది, రాజకీయ ప్రస్థానం మొదలు ఉప్పెన ల ఉన్న రాజకీయ చివరి దశలో ఆయన రాజకీయాలకు దూరమయ్యారు,

# స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

- సంస్థాన్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు
- వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకనంద జయంతి వేడుకల

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 12:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.ఆయన స్ఫూర్తి నేటి యువతరానికి మార్గదర్శకం కావాలి. ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు







వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ దోనూరు వీరా రెడ్డి మాట్లాడుతూ సనాతన భారత దేశ గొప్పదనాన్ని ప్రపంచ వేదికల పైన మాట్లాడి విశ్వవ్యాప్తం చేసింది స్వామి వివేకానందడే.వేదాలు,ఉపనిషత్తులు వాటి సారాన్ని వివిధ దేశాల్లో వివరించడంతో నాటి నుండి నేటి వరకు వివిధ దేశాల్లోని కొందరు సనాతన హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్నారు. ప్రధాని మోదీ వివేకానంద చూపిన మార్గంలో నడుస్తూ ప్రపంచ అవనిపైన భారత దేశాన్ని ముందు వరుసలో నిలుపుతున్నాడు అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో వాయిల పెల్లి మాజీ సర్పంచ్ బచ్చనగోని దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్ భాస్కర్ నరసింహా గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల్ల బాలకృష్ణ , మాజీ సర్పంచ్, కొండ్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ,టిఆర్ఎస్ జిల్లా నాయకులు, పాశం కృష్ణ యాదవ్ , తెలంగాణ బిక్షం, పేరా రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య ,స్ఫూర్తి కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్, వివేకనంద యువ కేంద్ర, సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు సురపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు, రాసల్ల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు ఉష్కాగుల గిరి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జక్కర్తి బిక్షపతి, కుడాల మహేందర్ రెడ్డి, కట్కూరి వెంకటేష్ గౌడ్, చిలువేరు వెంకటేశం, వీరమల్ల ఆంజనేయులు గౌడ్, కొగురి శ్రవణ్, గూడూరు మంజునాథ్ రెడ్డి, కట్కూరి శ్రీకాంత్, విడాం వినోద్, నర్సింగ్ రమేష్,మరసాని సాయి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బండ మధుకర్ రెడ్డి , బిజెపి కార్యకర్తలు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

- ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12**

బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని నలుమూలల విశ్వవాప్తం



చేసినటువంటి స్వామి వివేకానంద ని యువత ఆదర్శంగా తీసుకొని సమయస్ఫూర్తిగా మంచి విజయాలు అందుకోవాలని వివేకానంద చెప్పినట్టుగా కలలు కనడమే కాదు వాటిని నెరవేర్చే వరకు యువత మేలుకొని ఉండాలి. అని దేశ ప్రజలను చైతన్య పరిచినటువంటి స్వామి వివేకానంద ని స్మరించుకోవడం చాలా అవసరం అని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నకిరేకల్ ఇన్చార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య . జిల్లా కార్యదర్శి తాటిపాముల శివ, వనం అంజయ్య. మల్లీ లింగస్వామి,నోముల శ్రీను, సంజీవ, భాస్కర్, గణేష్, ప్రవీణ్ శివరంజని, మధు, సుధాకర్, మల్లేష్ బాతుక, నరేష్, బట్టి రమేష్ ,మల్లికార్జున చారి, మోహన్ అజయ్, రమేష్, మహేష్, ఉపేంద్ర చారి t, సంతోష్ ,రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు....

- గుజ్జుల రాజ్ కుమార్ జాతీయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు.

**న్యూఢిల్లీ వెలుతురు తెలంగాణ భవన్ జనవరి 12:**



తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ భోగి ,మకర సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు భోగి భోగభాగ్యాలను ,సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని అవి మీ జీవితాంతం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అదేవిధంగా మామిడి తోరణాలతో పసుపు కుంకుమలతో, ముత్యాల ముగ్గులతో కళకళలాడే వాకిళ్ళతో మీ ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో ఉండాలని మీకు ,మీ కుటుంబ సభ్యులకు భోగి ,మకర సంక్రాంతి కనుమ పండుగ శు భాకాంక్షలు. గుజ్జుల రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత మరియు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు.

# వివేకానంద 163 జయంతి ని ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:** ఆదివారం రోజున స్వామి వివేకానంద 163 జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద ఆశయాలను యువకులు నెరవేర్చారని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, జైస్వాల్, ప్రియరాజ్, శివ, సందీప్, శేఖర్, అనూష, నిజాం, ఆఫ్ సార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడా రంగంలోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలి.

- చిలుక మధుసూదన్ రెడ్డి చైర్మన్ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ





**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 12:** అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను జనవరి 12 శ్రీ స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని అనాజ్ పూర్ ప్రీమియం లీగ్ సీజన్ - 10. అనాజ్ పూర్ పాటి ప్రీమియర్ లీగ్ సీజన్-7..మరియు జూనియర్ నవోదయ యువజన సంఘం ఏర్పాటుచేసిన పలు క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి గారు మరియు గ్రామ పెద్దలు..పలు యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం స్పాన్సర్స్ తో పాటు క్రీడాకారులు నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# స్వామి వివకానందుని స్ఫూర్తితో యువత కదాలాలి

- జాతీయ యువజన దినోత్సవం రోజున ఆయన జయంతి నిర్వహించుకోవడం దేశానికి గర్వకారణం.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12**



నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సామజిక కార్యకర్త వేముల సైదులు కోరారు. ఈరోజు కక్కిరేణి గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్ లో స్వామి వివేకానందనీ 163 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూ మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు. బలమే జీవనం ..బలహీనతే మరణం .కెరటం నా ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు.పడి లేచినందుకు శక్తి అనేది డబ్బులల్లో లేదు. మంచితనంలో పవిత్రతలో ఉంది అని ఎన్నో స్ఫూర్తి వంతమైన సందేశాలు అందించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి నరేష్ , యాదయ్య , కన్నబోయిన మల్లేష్ , బుర్ర నరేందర్, నరసింహ , కోట మహేష్ తేడ్ల అనిల్, పర్వతాలు , శివరాం అక్షిత , తనుష్ శంకరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ దుండగులను శిక్షించాలి




**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12**

నిన్న యాదాద్రి జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలోకి కొంతమంది భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ నేతలు కార్యాలయంలోకి చొరబడి ఫర్నిచర్ ను మరియు అద్దాలను పగలగొట్టడం జరిగింది. ఫ్లెక్సీలను చించి పార్టీ ఆఫీస్ పై దాడి చేసి విధ్వంసం చేయడం జరిగింది. కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలియజేస్తూ, ఈరోజు ఈ యాదాద్రి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమం కు వెళుచుండగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవును మరియు రామన్నపేట మండల నాయకులను రామన్నపేట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగింది. అరెస్ట్ అయిన వారు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్. జిల్లా నాయకులు బద్దుల రమేష్. టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం. సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్. నాయకులు ఆవుల నరేందర్, మోటే నరేష్, నల్ల సైదులు, రేముడాల వెంకన్న, కొండగడప చింటూ, మెడబోయిన నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుండ్రంపల్లి రోడ్డు గుంతలు.. గుండెల్లో మొదలవుతున్న గుబులు గూగుల

- **పోచబోయిన మల్లేష్ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 12**




మరమ్మతులకు నోచుకోని ఎల్లంకి నుడి గుండ్రంపల్లి రహదారి పట్టించుకునేది ఎవరు రహదారి నిర్మించేది ఎన్నడు ఎన్ని ధర్నాలు చేసినా ఎన్ని రాస్తారోకోలు చేసిన నిరూపంగా నిరసనలు దీనిపై ఎమ్మెల్యే వీరేశం ఎలక్షన్లో ఇచ్చిన మాట నెరవేర్చుకోవాలని ఈ రోడ్డు మార్గాన్ని త్వరగా వెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రహదారిపై రైతులు ఉద్యోగస్తులు ఇక్కడ ఉన్న కంపెనీలు అన్నిటికి ఈ రహదారి మీదనే ప్రయాణిస్తున్నారు. ఈ రహదారి మీద ప్రయాణిస్తున్న అంతసేపు భయం గుప్పెట్లనే ప్రయాణిస్తున్నారు. అధికారులు రాజకీయ నాయకులు దీనిపై స్పందించి త్వరగా మరమ్మతులు చేయకపోతే మాత్రం మళ్లీ నిరసన కార్యక్రమాలు మొదలుపెడతాం .

## కొట్టాల గ్రామంలో వివేకానంద ని జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన వివేకానంద సంఘం

- **ముఖ్యఅతిథి గా పాల్గొన్న డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ**

**మర్రిగూడ వెలుతురు జనవరి 12:**



నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామంలో కొట్టాల వివేకానంద సంఘం ఆధ్వర్యంలో 163 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కల్లెట్ల అరుణ్ సాగర్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ గంట కవిత యాదయ్య ,మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్ ముఖ్య అతిథులుగా డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం వివేకనంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. వివేకానందుని యొక్క ఆచరణ కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది యువతరమా మేలుకో నిర్మాణానికి పూనుకో దేశ అభివృద్ధిలో యువత ముందుండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల యాదయ్య, జనగాం శేఖర్ గంట ముత్యాలు, కొలుగూరి అంజయ్య,, గంట మల్లయ్య, గంట రాములు, కొలుగూరి విష్ణు, నేర్లకంటి శంకరయ్య, గంట నరేష్,కొలుగూరి మురళి కల్లెట్ల అభిలాష్, గ్రామ యువతీ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులముందస్తు అరెస్టు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 12:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ పార్టీ కార్యాలయం పైన రెండు రోజుల క్రితం దాడి చేశారు.నిన్న బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం పైన కాగ్రెస్ నాయకులు దాడికుడిగారు.ఈ సందర్భంగా ప్రతిదాడులు జరగకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన సంస్థాన్ నారాయణపురం పోలీసులు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు పోరాటం అనేది మాకు కొత్త కాదు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు మా ఈ పోరాటం ఆగదు ప్రభుత్వాన్ని ఇలాగే ప్రశ్నిస్తూనే ఉంటాము. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన వాళ్ళు మాజీ మండల అధ్యక్షులు శ్రీరాముల నరసింహ, బీ ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, మండల యువజన విభాగం నాయకులు కొప్పు రామకృష్ణ, సంద శ్రీకాంత్ ,గుండుమల్ల కిరణ్ కుమార్ ఉన్నారు.

# స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- **ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ యువజన అవార్డు గ్రహీత కైరం కొండ నవీన్ కుమార్**

**వెలుతురు, యాదగిరిగుట్ట, జనవరి 12**



స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ యువజన అవార్డు గ్రహీత కైరం కొండ నవీన్ కుమార్ పిలుపునిచ్చారు ఆదివారం యాదగిరిగుట్టలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకనంద యువతకు మార్గదర్శి అని అన్నారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగాలని కోరారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అన్నారు ముఖ్యంగా యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అందుకోసం యువత ప్రతిక్షణం సద్వినియోగం చేసుకుంటూ వారి వారి రంగాలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు . యువత ఈనాడు అనేక రకాల చెడు వ్యసనాలకు బానిస అవుతూ చెడు మార్గాలలో పయనిస్తున్నారని ఇది సరి అయింది కాదని అన్నారు యువత మీద దేశం యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉందని దేశ భవిష్యత్తు కోసం యువకులు స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వారి వారి రంగాలలో గొప్ప స్థాయికి వెళ్లేలా ముందుకు సాగాలని కోరారు. స్వామి వివేకనంద అందించిన స్ఫూర్తితో ఆయన జీవితాన్ని అధ్యయనం చేసిన అనేకమంది ఈనాడు మన దేశంలోనే కాకుండా అనేక దేశాలలో ఉన్నత రంగాలలో వెలుగుతూ భారతదేశానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పుట్ట హనుమంత్ ఆకుల గిరిబాబు యువ నాయకులు ఆవుల భాను ప్రకాష్ అన్నారం అరుణ్ సాయి నాగరాజు వెంకటేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు డబ్బులు ఇచ్చామనడం పూర్తిగా అవాస్తవం

- **దేవాలయాల కళ్యాణ కట్టల రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ జానకిరామ్**

**వెలుతురు, యాదగిరిగుట్ట, జనవరి 12,**



స్థానిక ఎమ్మెల్యేకు తాము ఉద్యోగాల పర్మినెంట్ కోసం డబ్బులు ఇచ్చామని టిఆర్ఎస్ సీనియర్ నేత వ్యాఖ్యానించడం సరైంది కాదని ఇందులో ఎలాంటి వాస్తవం లేదని దేవాలయాల కళ్యాణకట్టల రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ జానకిరామ్ అన్నారు.బిఆర్ఎస్ సీనియర్ నేత చేసిన ఈ ఆరోపణను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ప్రకటనలు చేయడం సరైనది కాదని అన్నారు తాము ఇప్పటివరకు ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు కేవలం తమ సమస్యలను తెలియజేసుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే గారిని మంత్రులను ఎప్పటికప్పుడు కలుస్తున్నామని అన్నారు తాము ఎంతో కాలంగా కళ్యాణకట్టలో పనిచేస్తున్నామని తమకు కళ్యాణకట్ట దేవస్థానంలో పర్మినెంట్ చేయడంతో పాటు సరైన వేతనాలు కల్పించాలని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రజాప్రతినిధులను తరచుగా కలుస్తూ విన్నవిస్తున్నామని తెలియజేశారు అంతేకానీ ఎవరికీ ఎక్కడ ఒక్క రూపాయి కూడా ఇచ్చింది లేదని అన్నారు కానీ శనివారం టిఆర్ఎస్ సీనియర్ నేత తాము స్థానిక ఎమ్మెల్యే గారికి పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చామని ఆరోపించడం సరి అయింది కాదని అన్నారు . ఆయన చేసిన ఈ ప్రకటన వల్ల తాము ఎంతో నష్టపోతున్నామని అన్నారు. తమకు జరిగే పనులు కూడా కాకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. తాము ఎంతో కష్టపడి కళ్యాణకట్టలో పనిచేస్తూ తమ ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తమలాంటి వారికి సహకరించాల్సింది పోయి ఇలాంటి నిరాదారమైన అవాస్తవమైన ప్రకటనలు ఆరోపణలు చేయడం వల్ల తమకు నష్టం కలిగించిన వారు అవుతారని అన్నారు ఇప్పటికైనా వారు చేసిన ఈ ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు . సమావేశంలో నాయకులు రాచకొండ రమేష్, రాచకొండ నాగరాజు, రాచకొండ శ్రీనివాస్, సత్యనారాయణ , సుదర్శన్ , బి వెంకటేష్ , బి అనిల్, సాయి, బి అరవింద్ , సతీష్, పరమేష్ , రాజు హరికుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం వేడుకలు




**కాజీపేట వెలుతురు జనవరి 12:**

కాజీపేటలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో ఆదివారం నాడు వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలను బ్రాంచ్ యువజన విభాగం కార్యదర్శి జాల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు సంఘ్ జోనల్ యువజన విభాగం కార్యదర్శి పాక రాజ్ కుమార్ మరియు లోకో రన్నింగ్ బ్రాంచ్ చైర్మన్ కే.రవి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాక రాజ్ కుమార్ మాట్లాడుతూ సంఘ్ డివిజన్ మరియు జోనల్ నాయకత్వాలు యువతను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని, యువతకే మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. యువత వివేకానందుని మార్గంలో పయనించాలని నాయకత్వపు లక్షణాలను అభివృద్ధి పరచుకొని భవిష్యత్తు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. లోకో రన్నింగ్ బ్రాంచ్ చైర్మన్ కే రవి మాట్లాడుతూ సీనియర్ నాయకుల సుదీర్ఘ అనుభవాలను తెలుసుకొని, యువత వాటిని ఒక పాటంగా స్వీకరించాలని, తదనంతర భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన యువజన విభాగాన్ని కొనియాడారు. దేశ భవిష్యత్తుకు యువతే మూలాధారం అని వివేకానందుని బోధనలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లోకో షెడ్ చైర్మన్ మాధవరావు ఎస్.ఎన్.టి ట్రెజరర్ యాకూబ్ పాషా, గుప్త, వరప్రసాద్ రెడ్డి, పరమేశం, కృష్ణ చారి, సంతోష్ బాబు, సురేష్, ప్రవీణ్, కిషోర్, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని రేవంత్ రెడ్డి ఖూనీ చేస్తున్నారు : మెతుకు ఆనంద్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 12:**




యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తున్నాం. ఈ రోజు కూడా బీఆర్ఎస్ నేతల అరెస్టులు జరిగాయి. వారిని వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే మెతుక్ ఆనంద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలనను అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు కాలేదు. ఏడో గ్యారంటీ పత్తా లేదన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా మారి పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. వికారాబాద్ జిల్లాలో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డికి అధికారులు రాచ మర్యాదలు చేస్తున్నారు.లగచర్ల ఘటన తర్వాత వికారాబాద్ జిల్లా కలెక్టర్ తన కార్యాలయం నుంచి బయటకు వచ్చి మరీ స్వాగతం పలికారు ..ఇంతకుముందు ఇలాంటిది ఎప్పుడైనా జరిగిందా? అని ప్రశ్నించారు.

తిరుపతి రెడ్డికి అధికారుల సమక్షంలో స్కూల్ విద్యార్థులను ఎండలో నిలబెట్టి మరీ స్వాగతం చెప్పడం సిగ్గు చేటన్నారు.కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్యకు కారకుడైన తిరుపతి రెడ్డి పై ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు కాలేదని ప్రశ్నించారు. సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి కేటీఆర్ పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. అలవి కాని హామీలు ఇచ్చి రేవంత్ మాట తప్పారు. కాంగ్రెస్ నేతలు గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు పంజగుల శ్రీశైల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బీజేపీ సూర్యపేట జిల్లా అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఓసి నా..?



**సూర్యాపేట జిల్లా వెలుతురు జనవరి 12:**

బీజేపీ పార్టీ రెండు పర్యాయాలు జిల్లా అధ్యక్ష పదవి బొబ్బ భాగ్యరెడ్డి చెసినారు, ఇప్పుడు జిల్లా అధ్యక్ష పదవి బీసీ లకు కేటాయించలాని బిజేపీ పార్టీ గీత సెల్ రాష్ట్ర కో కన్వీనర్ బూర మాల్సూర్ గౌడ్ రాష్ట్ర పార్టి ని కోరారు, బిజేపీ రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య ఎస్సీ%శ్రీ%, ఎస్టీలకు కేటాయించలని , జిల్లా నాయకులు భాగ్యరెడ్డి, తుక్కని మన్మదు రెడ్డి ఓసి లకు కేటాయించాలని బిజేపీ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు, వీరితో పాటు పలువురు బిజేపీ పార్టీ నాయకులు గజ్జల వెంకటరెడ్డి, బొలిషెట్టి కృష్ణయ్య, చల్లమల్ల నర్సింహా, చంద్రారెడ్డి, అక్కిరాజు యశ్వంత్ తథితరులు అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు, బీజేపీ రాష్ట్ర పార్టీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నా""జిల్లా అధ్యక్ష పదవి" బీసీ న,ఎస్సీ న, ఓ సి నా""" వేచి చూడాల్సిందే.

## శుభకార్యం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**వెలుతురు, నల్గొండ, జనవరి 12:**

నల్లగొండ పట్టణంలోని బండారి గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ బాల్య మిత్రుడు గాలెంక అశోక్ కుమార్ ( ఏ ఎస్ ఐ )పిల్లల నూతన పట్టువస్త్రాల అలంకరణ మహోత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ , ఈ కార్యక్రమంలో పలువురు బంధు మిత్రులతో పాటు స్నేహితులు పాల్గొన్నారు,

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 12 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్ద శంకరంపేట కేంద్రంలో వివేకానంద విగ్రహానికి వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రపంచవ్యాప్తంగా యువతలో విశేష ఆదరణ కలిగిన మహోన్నత వ్యక్తి అని చికాగో సమావేశంలో తన ప్రసంగంతో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల కు తెలియజేశారని అన్నారు.. బిజెపి మండలాధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన వంద మంది యువకులు ఉంటే ఈ దేశ భవిష్యత్తును మారుస్తానన్న వివేకానందుని మాటలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయి మధుసూదన్.. నాయకులు విగ్రం సుభాష్ గౌడ్.. బండల శ్రావణ్.. గాండ్ల సంగమేశ్వర్.. యువజన సంఘాల నాయకులు సీతారామరావు దేశ్పాండే... క్రాంతి లాల్.. వీరప్ప.. జైహింద్ రెడ్డి.. రవి వర్మ ..సర్వేశ్వర్.. శివశంకర్.. రమేష్.. సంతోష్.. శైలేష్.. దినేష్.. మధు.. ప్రమోద్.. ఆనంద్.. దత్తు తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## రక్త దానం ద్వారా నిండు ప్రాణం నిలుపుదాం

- అప్పం శ్రావణ్ కుమార్




**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:**
రక్త దానం చేయడం ద్వారా నిండు ప్రాణం నిలుపుదామని జహీరాబాద్ బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు, పద్మశాలి యువజన సంఘం నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ యువతకు పిలుపు ఇచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. యువకులు, వ్యాపారస్తులు, వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా శిబిరానికి హాజరై రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వివేకానంద జయంతి సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు రావని తెలిపారు. ఆరోగ్యవంతులైన వారి నుంచి మాత్రమే రక్తాన్ని సేకరిస్తారని పేర్కొన్నారు. శస్త్ర చికిత్సలు, ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్స సమయంలో రక్తం అవసరం పడుతుందన్నారు. రక్త హీనతతో బాధపడేవారికి రక్త దాతల కారణంగా ప్రాణం నిలబడే అవకాశం ఉందన్నారు. అందుకే తన వంతు ప్రయత్నంగా రక్తదాన శిబిరాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## బాగారెడ్డి స్టేడియంలో రేపు ముగ్గుల పోటీలు....




**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:**
ఖిజర్ యాఫై గోల్డ్ కప్ – 3 లో భాగంగా జహీరాబాద్ లో గల బాగారెడ్డి స్టేడియంలో రేపు ఉదయం 10 గంటలకు మహిళా కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు ఆసక్తి కరమైన బహుమతులు ఇవ్వబడునని వారు తెలిపారు. ఈ పోటీలో అందరూ ఆహ్వానితులేనని కావున అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనగలరని వారు కోరారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్



**మనోహరాబాద్ వెలుతురు జనవరి 12:**
మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మనోహరాబాద్ హైవే వద్ద స్వామి వివేకానంద చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు వివేకానందుడు దేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి, రవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

**చేర్యాల, జనవరి 12 వెలుతురు:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్త జనులతో కిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బొనాలు సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టోర్నమెంట్ ను అందరూ సంతోషంతో జరుపుకోవాలనహాలి

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్
- ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య





**కన్నాయిగూడెం వెలుతురు జనవరి12:**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథిగా రావడం జరిగింది క్రీడాకారులను ఉద్దేశించి సూర్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ కు విచ్చేసిన ప్రతి ఒక్క క్రీడాకారునికి శుభాకాంక్షలు తెలియజేసారు ఆటలో గెలుపు ఓటములు సహజం సంక్రాంతి పండుగ సందర్బంగా నిర్వహించిన టోర్నమెంట్ ను అందరూ సంతోషంతో జరుపుకోవాలని అన్నారు ఎల్లవేళలా క్రీడాకారులకు ప్రభుత్వం అందుబాటులో ఉండి ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక కన్నాయిగూడెం మండల ఎస్సై ఇనుగాల వెంకటేష్ విచ్చేసి మాట్లాడుతూ మారుముల అటవీ ప్రాంతంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించిన యూత్ కాంగ్రెస్ కు అభినందనలు తెలియజేసారు యువత క్రీడాల్లో రాణించాలని మా ప్రోత్సాహం ఎప్పటికి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,మండల ఇంచార్జి జాడి రాంబాబు,జిల్లా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు,జిల్లా యువజన కాంగ్రెస్ కోశాధికారి అన్వేష్,యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్,కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్,గోవిందరావు పేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి,జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంబశివ,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చీదరి సుమన్,బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,మైనారిటీ సెల్ అధ్యక్షులు యకూబ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్,స్థానిక ప్రెస్ మీడియా రిపోర్టర్లు క్రీడకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా రాజకీయాల్లో కాక రేపుతున్న.. బిఆర్ఎస్ నేతల హాట్ కామెంట్స్... !!?

### మొన్న కంచర్ల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు...
### నేడు కర్రె వెంకటయ్య కామెంట్స్ ...

( పుట్ట హనుమంత్ )

**వెలుతురు , యాదగిరిగుట్ట , జనవరి 12**



యాదాద్రి భువనగిరి జిల్లాలో వరుసగా బిఆర్ఎస్ నేతల హాట్ కామెంట్స్ కాక రేపుతున్నాయి. జిల్లాలో రాజకీయాలను ఒక కుదుపు కుదుపుతున్నాయి. మొన్నటికి మొన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి చేసిన హాట్ కామెంట్స్ తో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది . ఆయన కామెంట్స్ తో ఆవేశంతో ఊగిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఏకంగా బిఆర్ఎస్ కార్యాలయం పైనే దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. దీనిని ఖండిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహించారు . మరుసటి రోజున జిల్లా కేంద్రమైన భువనగిరిలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిని ఖండిస్తూ మహా ధర్నాకు బిఆర్ పిలుపునిచ్చింది . దీంతో ఆదివారం రోజున ఎక్కడికక్కడ తెల్లవారుజాము నుండి బిఆర్ఎస్ నాయకులను హౌజ్ అరెస్టులు చేశారు. యాదగిరిగుట్టలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని కూడా హౌస్ అరెస్టు చేశారు. ఈనేపథ్యంలో యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇమ్మడి రామిరెడ్డి, పాపట్ల నరహరి, గడ్డమీది రవీందర్ గౌడ్, ఆవుల సాయి యాదవ్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా ఎక్కడికి అక్కడ బిఆర్ఎస్ పార్టీ నాయకులను హౌస్ అరెస్టులు చేయడంతో పాటు మరికొంతమందిని ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు . ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసిన హాట్ హాట్ కామెంట్స్ కూడా జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కేలా చేశాయి . ఆయన కామెంట్స్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరి అయింది కాదు అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు . బిఆర్ఎస్ నాయకులు ఇలాగే మాట్లాడితే తాము కూడా మాట్లాడగలమని, వారు ఇలాగే ఇష్టం వచ్చినట్లు తమ నాయకులు, తమ కాంగ్రెస్ పార్టీపై మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ నాయకులు గట్టిగా కౌంటర్ ఇస్తున్నారు. కాగా వరుసగా అటు జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఇటు యాదగిరిగుట్టలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసినటువంటి హాట్ కామెంట్స్ తో ఒక్కసారిగా ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయాల్లో రాజకీయ వాతావరణం పూర్తిగా వేడెక్కింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ యాదాద్రి భువనగిరి జిల్లాలో సర్వత్ర నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతున్న పొలిటికల్ వార్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , యాదగిరిగుట్ట మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య చేసిన వ్యాఖ్యలు ఇటు జిల్లా రాజకీయాలతో పాటు అటు రాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారాయి. ముస్ముందు ఈ పొలిటికల్ వార్ ఎక్కడికి దారితీస్తుందోననే చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ హాట్ గా కొనసాగుతోంది.

# చివరి దశకు చేరుకున్న ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ -3 పోటీలు...

- ఫైనల్ కు చేరిన డాలి సీసీ నాగర్ కర్నూల్, నేషనల్ కలిమ్ 11 (ZHB) జట్లు...
- మొదటి సెమీ ఫైనల్ కు ముఖ్య అతిధులుగా హాజరైన ఈద్గా కమిటీ అధ్యక్షులు ఎండీ. మాజీద్, ఇనాయత్...
- రెండవ సెమీ ఫైనల్ కు ముఖ్య అతిధిగా హాజరైన పట్టణ ఎస్ ఐ ఎం. కాశీ నాథ్..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 12:**
ఇంతచక్కటి టౌర్నిని నిర్వహించి దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను రప్పించి ఇక్కడ ఆడించడం హర్షించదగ్గ పరిణామం అని, కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి, ఇందులో అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం కల్పించి స్థానిక యువతను ఖిజర్ యఫై ప్రోత్సహించడం అభినందనీయమని ఈద్గా కమిటీ అధ్యక్షులు ఎండీ. మాజీద్, ఉపాధ్యక్షులు ఇనాయత్, స్టేట్ టీచర్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండీ. మాజీద్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ సమీ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఆదివారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా జరిగిన చివరి సెమీ ఫైనల్స్ మ్యాచ్ లో ముఖ్య అతిధులుగా వారు హాజరైయి మాట్లాడారు. ఈ రోజు జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ డాలి సీసీ నాగర్ కర్నూల్ మరియు మాక్ సీసీ మధ్య జరిగింది. టాస్ గెలిచిన డాలి సీసీ నాగర్ కర్నూల్ జట్టు మొదట బాటింగ్ ఎంచుకొని నిర్ధారిత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మాక్ సీసీ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసి ఓటమి పాలైంది. దింతో డాలి సీసీ నాగర్ కర్నూల్ 12 పరుగులతో విజయం సాధించి ఫైనల్ లో ప్రవేశించింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అమాన్ భాదొరియాకు ముఖ్య అతిథిగా హాజరైన ఈద్గా కమిటీ అధ్యక్షులు ఎండీ. మాజీద్, ఉపాధ్యక్షులు ఇనాయత్ మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు.

### క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం యువత నడుం బిగించాలి : ఎస్ఐ కాశినాథ్

యువత క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం నడుంబిగించాలని జహీరాబాద్ సబ్ ఇన్స్ పెక్టర్ సిహెచ్ కాశినాథ్ అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఖిజర్ యఫై గోల్డ్ కప్ సేమి ఫైనల్.2 కి పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ కాశినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా అల్ రౌండర్ అభిషేక్ ఫథక్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి నేటి యుగంలో యువత కేవలం స్మార్ట్ ఫోన్లపై యూట్యూబ్లపై ఆధారపడి రకరకాల వ్యసనాలకు గురవుతున్నారు. ఇలాంటి తరుణంలో జహీరాబాద్ పట్టణంలో ఇంత పెద్ద మొత్తంలో టోర్నమెంట్ను ఏర్పాటు చేసి దేశంలోనే నలుమూలల నుండి క్రీడాకారులను తీసుకువచ్చే జహీరాబాద్ ప్రాంత వాసులకు పిల్లల పట్ల ఆసక్తి పెంచేందుకు కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. ఎవరైతే క్రీడలను ఆసక్తిగా తిలకించి ఆడుతారో వారు ఎంతవరకాలుగా దృఢంగా ఉంటారని అన్నారు. గెలిచినవారు ఉత్సాహంగానే ఉంటారు కానీ ఓడిన వారు మాత్రం విజయానికి నాందిగా తీసుకొని మరో మెట్టు ఎదగాలని ఆకాంక్షించారు.

సెమీ ఫైనల్ – 2 మ్యాచ్ నేషనల్ కలిమ్ 11 మరియు మస?తి సీసీ మధ్య జరిగింది. మస?తి సీసీ జట్టు టాస్ గెలిచి మొదట బాటింగ్ ఎంచుకొని 19.5 ఓవర్లలో 181 పరుగులు చేసింది. దింతో 182 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన నేషనల్ కలిమ్ 11 జట్టు 17.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 4 వికెట్లతో ఘన విజయం సాధించి ఫైనల్ లో ప్రవేశించింది. జనవరి 14 న జరగబోయే ఫైనల్ పోటీల్లో డాలి సీసీ నాగర్ కర్నూల్ మరియు నేషనల్ కలిమ్ ఎలెవన్ 11 మధ్య జరగనుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబుద్ యెఫై, ఆదం యాఫ్ఇ, పబ్బతి సంతోష్ కుమార్ ,రాములు నేత ,విజయరాథోడ్, అబ్దుల్లా, ఫిరోజ్, జ్యోతి పడాల్, అప్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## భానూర్ గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

- ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు వెలుతురు జనవరి 12:**
పటాన్ చెరు మండలం భానూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు మెదక్ పార్లమెంట్ ఇంఛార్జి నీలం మధు గార్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

## ఉసికెబావి గ్రామంలో హజ్రత్ సయ్యద్ సదుల్లా హుస్సేని షా బాబా దర్గాలో అంగరంగ వైభవంగా ఉర్సు ఉత్సవం

- ప్రత్యేక ప్రార్ధనలు చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ వెలుతురు జనవరి 12:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉసికెబావి గ్రామంలో హజ్రత్ సయ్యద్ సదుల్లా హుస్సేని షా బాబా దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు శ్రీనన్న గారిని ఘనంగా సన్మానించారు.

## కరీంనగర్ సమీక్షా సమావేశంలో ఘర్షణ - వాగ్వాదం

- ఎమ్మెల్యే సంజయ్- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం
- పార్టీ మారిన ఎమ్మెల్యే నీవు ఎందుకు మాట్లాడుతావ్ అని ప్రశ్నించిన కౌశిక్ రెడ్డి
- నీవు ఎన్ని పార్టీ లు మారినవ్ తెలుసుకో అంటు సంజయ్ కౌంటర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:**



ఆదివారం కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ ను మాట్లాడ కుండా అడ్డు వచ్చిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీంతో ఒక సారిగా సమావేశం వేడెక్కింది, దీనికి సంబంధించిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా మైక్ గుంజుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంజయ్‌ను "ఒరేయ్ ఏ పార్టీరా నీది" అంటూ సంబోధించిన కౌశిక్ రెడ్డి దీంతో మాటామాటా పెరగడంతో మంత్రులు ఉత్తమ్, పొన్నం. శ్రీధర్ బాబు లు జోక్యం చేసుకుని వారిని నివారించారు. అనంతరం కౌశిక్ రెడ్డి ని సమావేశ మందిరం నుంచి బయటకు పోలీసులు తీసుకొచ్చారు, అనంతరం సమావేశం సబబు గా జరిగింది, అయితే ఈ సంఘటన పైన మంత్రులు స్పందించారు, ఇది రాజకీయ కుట్ర అన్నారు, ప్రజలకు న్యాయం జరగాలని ప్రభుత్వం నిర్వహించిన సమావేశంలో కావాలనే చేశారని ఆరోపించారు, అలాగే ఆయన ఎన్ని పార్టీలు మారినా ఫరువ్వలేదు కానీ ఇప్పుడు ఆయన ప్రశ్నించిన తీరు చూస్తుంటే ద్యేయం వేదాలు వల్లించడం అని విమర్శించారు, అలాగే రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కిందని అనేలాగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కేసులలో ఇరుకున్ని వాటిని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు, ప్రజలు గమనిస్తున్నారని మంత్రులు ఉత్తమ్, పొన్నం, శ్రీధర్ బాబు లు అన్నారు, అలాగే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులతో పరిపాలన సాగిస్తున్నారని ఆరోపించారు, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు, పోలీసులకు తమ బిఆర్ ఎస్ ప్రభుత్వం అనేక విధాలుగా న్యాయం చేసిందని అయినా వారు మాత్రం నేడు రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ కి తొత్తుగా మారిందని కౌశిక్ రెడ్డి ఆరోపించారు,

## బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బండారి గాయత్రీ దేవి..







**కరీంనగర్ వెలుతురు జనవరి 12:**
కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలుగా బండారి గాయత్రీ దేవి ని నియమిస్తూ కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వరరావు నియామకపు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బాధ్యత అప్పగించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి,కరీంనగర్




జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కి , త్రిసభ్య కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు బాస సత్యనారాయణ కి , కోమల ఆంజనేయులుకి , ఓదెలు కి, నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా బాద్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ లో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని గాయత్రి దేవి ఈ సందర్భంగా తెలిపారు.

## చారిత్రకంగా సంక్రాంతి పండగ అనేక ముఖ్యమైన సంఘటనలతో ముడిపడి ఉంది..

- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు బూర్ల దక్షిణామూర్తి జి...

**కరీంనగర్ వెలుతురు జనవరి 12:**
చారిత్రకంగా సంక్రాంతి పండుగ అనేక ముఖ్యమైన సంఘటనలతో ముడిపడి ఉందని , ప్రధానంగా సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిని జరుపుకుంటున్నామని, ఈరోజు నుండే పగలు సమయం పెరిగి రాత్రి సమయం తగ్గుతుందని , సూర్యుడు ఉత్తరం వైపు ఉదయించడం ప్రారంభిస్తాడని, అలాగే సూర్యుని ప్రయాణం ప్రారంభాన్ని సూచిస్తుందని , ఈ ఉద్యమాన్ని ఉత్తరాయణం అని కూడా అంటారని రాష్ట్రీయ




స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జీ తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి సంవత్సరం 6 ప్రధాన పండుగల పేరిట కార్యక్రమాలు చేపడుతుందని, ఇవన్నీ కూడా హిందూ సాంప్రదాయంలో లోతుగా పాతుకపోయిన ముఖ్యమైన





వేడుకలన్నారు. ప్రధానంగామకర సంక్రాంతి చారిత్రక ప్రాముఖ్యత సూర్య భగవానుని చుట్టూ కేంద్రీకృతమై ఉందన్నారు. భారతీయ ఇతర పండుగల మాదిరిగా కాకుండా మకర సంక్రాంతి సూర్య గమనం ఆధారంగా ఉంటుందని , ప్రతి సంవత్సరం జనవరి 14 న స్థిరంగా ఈ పండుగ వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా సంక్రాంతి పండుగను విభిన్న పద్ధతులు, పేర్లు, ఆచారాలు, సాంప్రదాయాలతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి సమాజంలోని అన్ని వర్గాలను కలిసిపోయే విధంగా చేస్తుందన్నారు., ఈ పండుగ సందర్భంగా విశిష్టతతో అందించే నువ్వులు , బెల్లం కలయిక ఎంత మధురంగా ఉంటుందో , అంతే మధురంగా సమాజంలోని అన్ని వర్గాలు బేధాభిప్రాయాలు లేకుండా కలిసిపోవాలన్నదే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆకాంక్ష అన్నారు.. చీకటి నుంచి వెలుగులోకి, అసత్యం నుండి సత్యం వైపు , మరణం నుంచి అమృతం వైపు ప్రయాణానికి ప్రతీకగా నిలిచే ఇట్టి పవిత్రమైన రోజున భారతీయులు నదులలో పవిత్ర స్నానాలు, ధ్యానాలు చేస్తారన్నారు. మకర సంక్రాంతి వ్యవసాయ సమాజానికి కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. అలాగే ఈ ఋతువులో పకృతి మార్పు చెందుతుందని, జడత్వం నుండి చైతన్యం వైపు మార్పు చెందే దిశలో సంఘ్ కూడా ప్రకృతి మాదిరిగా సమాజంలో మంచి మార్పు చెందాలని ఆశిస్తూ ,ఈ సంక్రాంతి పండుగ నుండి సమాజానికి స్ఫూర్తి ని అందిస్తుందన్నారు. అనంతరం మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ గురుద్వారా గ్రంధి సర్దార్ జగ్బీర్ సింగ్ ప్రసంగించారు. ఇట్టి ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ బాధ్యులు డాక్టర్ రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, చామ మహేశ్వర్, బాలరాజు, స్వయం సేవకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో జరిగిన ఘటనను ఖండించిన మంత్రి పొన్నం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 12:**
కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలకు జిల్లా అధికారులు లీనమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిన్నారు మీ భాగస్వామ్యం ఎక్కడ తగ్గకుండా చూస్కోవాలిఈరోజు రోజున జరిగిన సంఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నాకరీంనగర్ లో జరిగిన సంఘటనలో పార్టీలు మారని వారు జీవిత కాలం ఒకే పార్టీలో ఉంటే దానికి ఒక అర్థం ఉంటుండే అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు, పార్టీలు మారిన వారు వైఎస్ఆర్సీపీ లో తెలంగాణ ఉద్యమకారుల పై రాళ్ళు రువ్వి కాంగ్రెస్ లోకి వచ్చి కాంగ్రెస్ లో అవకాశాలు పొంది.మళ్ళీ టీఆరెస్ లోకి పోయి ఆ పార్టీ నుండి ఏదో మాట్లాడితే అర్థం లేదని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు,ఈరోజు జరిగిన సంఘటన పై రాష్ట్ర నేతలు కేసీఆర్,కేటీఆర్ , హరీష్ రావు లు స్పందించాలని డిమాండ్ చేశారు, ఇటువంటి సంఘటనలు సమర్థిస్తున్నారా ..? ఎంకరేజ్ చేస్తున్నారా...? అంటూ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు, వీళ్ళందరికీ ఆదర్శంగా మీరు బూతు మాటలు మాట్లాడే స్కూల్ పెట్టుకున్నారా ..? ఇది మంచి పద్ధతి కాదన్నారు,





దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా లైబ్రరీ చైర్మన్ వస్తే ఆయనను ఎలా పిలుస్తారని జాయింట్ కలెక్టర్ ను బెదిరిస్తున్నారు.డెమోక్రసీ.ప్రభుత్వంలో ఉండే అందరినీ పిలుస్తారని మంత్రి చెప్పారు,ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి సహకరించాలని మిమ్మల్ని పిలిచామన్నారు, అలాగే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందించాలని మంత్రి కోరారు,ఇలా ప్రవర్తించడం మీ పార్టీ సంస్కృతి ఆ అంటూ పొన్నం మండిపడ్డారు,ఈ నాలుగు పథకాల్లో తెలంగాణ రాష్ట్రాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముందుండే విధంగా అధికారులు పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు ,

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

**రామాయంపేట, జనవరి 12 వెలుతురు:**
ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్‌లోని శామీర్‌పేట చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ (25) శామీర్‌పేట సర్కిల్‌లోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసేవాడు. కొంతకాలంగా ఇంట్లోకి డబ్బులు పంపించకుండా పెట్రోల్ బంకులోనే ఉంటూ ఆన్‌లైన్ బెట్టింగులు ఆడుతున్నాడు. బెట్టింగ్‌లో సుమారు రూ. 7.50 లక్షలు కోల్పోయాడు. పనిచేస్తున్న బంకులో



మరో రూ. 1.50 లక్షలు అప్పు చేశాడు. అన్ని కలిపి రూ. 9లక్షల వరకు అప్పులు అయ్యాయి. అప్పులు తీర్చే మార్గం తెలియక ఆందోళనకు గురై శామీర్‌పేటలోనే రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి తండ్రి చాకలి లింగం, భార్య వినోద, ఏడాది కూతురు ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

# యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి..

● పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**




వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనం పల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మన భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలు స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, చంద్రకాంత్, హిమగిరి రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సూర్యప్రకాష్ రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, కిషోర్, ప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం..

● కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**




స్వామి వివేకానంద ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్ కాలనీలో గల వివేకానందుడి విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితు దేశ అభివృద్ధిలొ యువత ఒక గొప్ప పాత్ర పోషించాలి అని అన్నారు. ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే స్వామి వివేకానందకి నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, పర్వతార సతీష్ కుమార్ జగదీష్ గౌడ్, కృష్ణారావు, యశ్వంత్, రవీందర్రావు, రమణారెడ్డి, శ్రీనివాస్, జగదీష్, రవి, అనిల్, మల్లేష్, హరి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల మనిషి దివంగత నేత పీజేఆర్..

- పీఏసీ ఛైర్మన్ అరికపూడి గాంధీ..



**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, సీఎల్పీ నాయకుడు, పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో గల పీజేఆర్ విగ్రహానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు పిజెఆర్ అని కొనియాడారు. నిత్యం పేద ప్రజల బాగు కోసం పరితపించే గొప్ప నాయకుడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి కూడు, గూడు కల్పించిన మహనీయుడని పిజెఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. పిజెఆర్ రాజకీయాలలో కొత్త ఒరవడిని సృష్టించారు అని, ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సురభి రమేష్ రావు...

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, జననీ రెసిడెన్సి అధ్యక్షుడు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురభి రమేష్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్య కాలం ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖసంతోషాలు నిలపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో భోగ భాగ్యాలతో సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. భోగభాగ్యాలు ఇచ్చే భోగి సరదాలను నిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని తెలంగాణ ప్రజలకు, బంధువులకు మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పేద ప్రజలకు ఉపయోగకరంగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం..

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ.1 కోటి రూపాయల అంచనా వ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరి కరణ, ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుదని అన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాశినాథ్ యాదవ్, భాస్కర్, మహేష్, సంతోష్ బిరాదర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత ముందడుగు వేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ..

**కూకట్ పల్లి జనవరి 12 వెలుతురు:**



స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత ముందడుగు వేయాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తా వద్ద గల వివేకానందుని విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లీ వివేకానంద నగర్ కాలని జాతీయ రహదారి పై ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి వడ్డేపల్లి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప రచయిత, హిందూ మత ఉపాధ్యాయుడు పాశ్చాత్య ప్రపంచానికి వేదాంత, యోగ పరిచయంలో అతను ఒక కీలక వ్యక్తి అని తెలిపారు. అలాగే జాతీయ యువజన దినోత్సవన్నీ పురస్కరించుకొని యువతకు సందేశం ఇస్తూ ఏదైనా సాధించగలిగిన శక్తి , సృష్టించగలిగిన శక్తి భారతదేశ యువతలో ఉందనీ మరి ఈరోజు మన యువత పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులై, శత్రు దేశాల యొక్క కుట్రలకు మోసపోయి మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి యొక్క జీవితాన్ని వినాశనం చేసుకుంటున్నార నీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి మార్గదర్శకాల్లో నడుస్తూ దేశ భవిష్యత్తును కాపాడుతూ, ప్రపంచా నలుమూలల భారతదేశ ఖ్యాతిని చాటుతు పెద్ద ఎత్తున ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన నీ అన్నారు. అదేవిధంగా భారతదేశ యువతకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సాకలోల్లపై సర్కార్ ది సవతి తల్లి ప్రేమేనా?



**వెలుతురు బోడుప్పల్ జనవరి 12:**

● రజక ఆత్మగౌరవ భవనానికి మోక్షం ఎప్పుడో

● స్థల కేటాయింపు జరిగి ఇన్నేళ్లైన ముందుకు సాగని పనులు

● రేవంత్ సర్కారు పై రజకుల ఆశలు అడిఆసలేనా!

*తెలంగాణ రాష్ట్రంలోని చాకలి(రజక) కులంపై సర్కారుది సవతి తల్లి ప్రేమే అనేది తెలిపోయింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాల పేరిటా స్థలాలు కేటాయించిన సంగతి అందరికీ విదితమే కానీ అందులోనూ రజకులకు పూర్తిగా అన్యాయమే జరిగింది.*

..వివరాల్లోకి వెళితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలనే ఉద్దేశ్యంతో తేది: 05/09/2018 న జీవో ఎంఎస్ నెంబరు 189 ద్వారా కొన్ని కులాలకు ఉప్పల్ బగాయత్, కొందరికి వేరు వేరు చోట్ల స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి నిర్మాణాలు కూడా చేపట్టారు. రజకుల కోరలు మేడిపల్లి మండల పరిధిలో 2 ఎకరాలు కేటాయిస్తూ జీవో కూడా జారీ చేసారు. కానీ నిర్మాణానికి ఎలాంటి నిధులు కేటాయించలేదు సరికదా హద్దులు కూడా చూపించకపోవడంతో ఆ ప్రభుత్వ భూమిపై భూరాబందులు కన్నుపడింది. అప్పటికే ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న నాయకులు ఇదే ఆదనుగా భావించి అధికారపార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో గత అనుభవంతో దొంగ పట్టాలను సృష్టించి అమాయక ప్రజల నుండి లక్షల సొమ్ము కాజేసేందుకు రంగం సిద్ధం చేసి బయనా కూడా జేబులో వేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సదరు ప్రజాప్రతినిధి భర్తపై బాధితుల ఒత్తిడి పెరిగింది తాను ఇంతవరకు ప్రజలను మభ్యపెట్టి నమ్మించి పోగుచేసుకున్న సొమ్ము తిరిగి అడుగుతుండడంతో అధికార పార్టీలోకి మారి ఇప్పుడు కొత్త రాగం అందుకున్నారు. రజక సంఘానికి కేటాయించిన భూమికి సంబందించిన జీవో రద్దు అయ్యిందని మీకు మీ స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు అప్పుడపుడు మంత్రులు, నాయకులను కలుస్తున్నట్లు ఫొటోలు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రజకుల ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన భూమిని రక్షించి భవన నిర్మానానికి అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా సంఘ నాయకులతో పాటు మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య నేతృత్వంలో గత శాసన సభ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కలిశారు. రజక సంఘం నాయకుల విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రే స్వయంగా హామీ ఇచ్చి ఒకవైపు నెలలు గడుస్తున్న స్థానిక అధికారుల నుండి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రజకులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు చదును చేయించి నివాసయోగ్యంగా మార్చుకోనేందుకు ప్రయత్నిస్తుండడం మరికొందరు శాశ్వత భవనాలు కూడా నిర్మించుకోవడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణలు జరుగుతున్నాయని ఫిర్యాదు మేరకు మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులు గతంలో కూల్చిన నిర్మాణలను పండగ సెలవులు రావడంట్తో తిరిగి నిర్మిస్తుండడంతో అక్రమార్కులకు మేడిపల్లి మండల రెవిన్యూ అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయమై రజకసంఘ నాయకులు ఫిర్యాదు చేసినా కనీసం క్షేత్రస్థాయిలో విచారణ జరపకపోవడం పట్ల ఆగ్రహి స్తున్నారు. జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి తప్పుడు ఇంటి పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని అమాయకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై,అక్రమార్కులకు అండగా నిలుస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు అవసరమైతే రాష్ట్రం వ్యాప్తంగా ఉద్యమం చేపట్టెందుకు సిద్ధంగా ఉన్నామని రజక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

● కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్సీ దయానంద్, ఉప్పల శ్రీనివాస్ లు

**వెలుతురు, హయత్ నగర్, జనవరి 12:**





సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 భూ పోరాట కేంద్రంలో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొన్న ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ ,టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు మహిళలకు చీరలు పంపిణీ చేశారు, అలాగే ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుముత్యాలయాదిరెడ్డి ,వాసవి క్లబ్ సంస్థ అధ్యక్ష కార్యదర్శి దయాకర్ , శ్రీనివాస్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, భూ పోరాట కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,